


సోమవారం 08-12-2025 | పేజీలు: 16

## గుట్టుచాటుగా అక్రమ కట్టడాలు..



6లో



# పల్లెల్లో ఊపందుకుంటున్న ప్రచారం

## జోరందుకున్న పంచాయతీ ప్రచారం ఓటర్ల అంతరంగంపై అంతర్మధనం

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,డిసెంబర్ 7 ,( ప్రజాజ్యోతి)**

గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారం జోరందుకుంది జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీ లలో బరిలో దిగిన అభ్యర్థులు అలుపెరగక ప్రచారం నిర్వహిస్తున్నారు .మొదటి విడత ఎన్నికలకు ఇక మూడు రోజులే మిగలడంతో ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి శ్రమిస్తున్నారు. ఎలాగైతే ఓటరు తమ ఖాతాలోకి వస్తారని ఎత్తులు వేస్తున్నారు. ఓటర్ల అంతరంగాన్ని తెలుసుకో వడానికి తమ మద్దతు దారులతో అంతర్మథనం చేస్తున్నారు. వ్యతిరేకత ను సైతం అనుకూలంగా మార్చుకోవాలని తెలిసిన దారులన్నింటిని అన్వేషిస్తున్నారు. కుల సంఘాలను సంప్రదించి వారికి కావాల్సిన తాయిలాలను సమర్పించడానికి సన్నద్ధమవుతున్నారు. ప్రధానంగా మహిళా ఓటర్ల ,యువత మద్దతు కూడగట్టు కోవడానికి కృషి చేస్తున్నారు.ఆచి తూచి మాట్లాడుతూ ఏ ఒక్క ఓటును నిర్లక్ష్యం చేయకుండా జాగ్రతలు తీసుకుంటున్నారు.

### ఊరి బయట ఓట్లపై దృష్టి

ఆయా గ్రామాల నుండి ఉన్నత చదువులు ఉద్యోగరీత్య ఊరి బయట వున్న ఓటర్ల పై అభ్యర్థులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు . ఎవరెవరు ఎక్కడ వున్నారు అని ఆరా తీస్తు వారి సమాచారం సేకరిస్తున్నారు .హైదరాబాద్ లో ఎక్కువగా స్థిరపడడంతో వారి వివరాలు సేకరించి ఒక రోజు అక్కడే అందరిని కలిగేలా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు .

## సింగరేణికి అనుబంధ సంస్థలుగా సింగరేణి గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్, సింగరేణి గ్లోబల్ లిమిటెడ్

- రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్‌లో పేర్ల రిజర్వు
- అనుబంధ కంపెనీలను లాభదాయకంగా నిర్వహించాలని సూచించిన కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ



7లో

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

- జైనథ్ మండలం నిరాలలో బీజేపీకి షాక్
- కాంగ్రెస్ లో చేరిన మాజీ బీజేపీ యంపీటీసీ చౌదరి
- బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీతో పాటు పలువురు అడ్వకేట్ల చేరికలు
- కండువాలు కప్పి స్వాగతించిన కంది శ్రీనివాస రెడ్డి
- కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలి
- పల్లెల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

5లో

## జోరుగా ఎన్నికల ప్రచారం

**కొమురం భీం జిల్లా ప్రతినిధి డిసెంబర్ 07 ప్రజా జ్యోతి :**

స్థానిక పంచాయతీ ఎన్నికల్లో భాగంగా కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో జోరుగా ఎన్నికల ప్రచారం జిల్లా కేంద్రంలోని వాంకిడి మండలం కమాన గ్రామంలో జోరుగా ఎన్నికల ప్రచారంలో ఆరవ వార్డు సభ్యురాలు తమ వార్డులోని ఓటర్లను మీ అమూల్యమైన ఓటును నాకు కేటాయించిన గ్యాస్ గుర్తుకు ఓటేసి నన్ను గెలిపించి వార్డు అభివృద్ధికి సహకరించాలని కోరారు కార్యక్రమంలో ఎన్నికల బరిలోని వార్డు సభ్యురాలు తదితరులు పాల్గొన్నారు



# రైతాంగ పోరాటం నుండి ఎదిగివచ్చిన ఉపాధ్యాయ నాయకుడు

**నిర్మల్, డిసెంబర్ 07 (ప్రజాజ్యోతి):** నిర్మల్ లోని టీఎన్జీవో భవన్ లోటీపీటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆరెపల్లి విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సంతాప సభలో టీపీటీఎఫ్ రాష్ట్ర నాయకులు రెడ్డిమల్ల ప్రకాశం మాట్లాడుతూ కామ్రేడ్ కె.నారాయణ ఎల్లప్పుడూ అలసట లేకుండా తాము ఎంచుకున్న రాజకీయాల కొరకు, ఉపాధ్యాయ సమస్యల కొరకు సమాజంలో అందరికీ సమాన అవకాశాలు అందాలని చివరి వరకు పనిచేశారు. పంచాయతీరాజ్ ఉపాధ్యాయుల హక్కుల కొరకు పిఆర్టియు సంఘం స్థాపనలో క్రీయాశీలక భూమికను పోషించిడమే కాకుండా ఆ సంఘానికి రాష్ట్ర కార్యదర్శిగా పని చేశారని, తదుపరి సమాజంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా సమాజ మార్పు కొరకు కృషి చేయాలనే ఆలోచనతో ఏపీటీఎఫ్ తెలంగాణ ప్రాంతానికి విస్తరింప జేయడంలో కూడా క్రియాశీలక పాత్ర పోషించారని తెలిపారు. ఉపాధ్యాయులను అభ్యుదయ భావాలు గల వారిగా నిబద్ధతతో వృత్తి ధర్మాన్ని నిర్వర్తించే వారుగా మార్చడంలో కె.నారాయణ ముందున్నారని, ఏపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసి ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీస్ రూల్స్ రూపకల్పనలో క్రియాశీలకంగా పనిచేశారని, విద్యా రంగంలో ఏర్పడిన అనేక సమస్యల పరిష్కారానికి ముందున్నారని అభిప్రాయపడ్డారు. విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ కు వ్యతిరేకంగా పోరాడిన వారిలో నారాయణ ఒకరని విద్యా పరిరక్షణ కమిటీ ఉపాధ్యక్షుడుగా పనిచేస్తూ అందరికీ



సమానమైన నాణ్యమైన విద్యను అందించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంలో ముందు వరుసలో కృషి చేశారన్నారు. నారాయణ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ఫెడరేషన్‌కు సహాయం అందించేవారని, అడ్వకేట్ గా ఉపాధ్యాయుల సమస్యలను న్యాయస్థానంలో పరిష్కరించటంలో ఎంతో చేయూత ఇచ్చారని నారాయణ లేని లోటు ఫెడరేషన్ తో పాటు ఉపాధ్యాయ లోకానికి సమాజానికి తీరని నష్టం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ నాయకులు ఆకుల సుదర్శన్ .బొడ్డు లక్ష్మణ్. పరమేశ్వర్.సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి నందిరామయ్య, జిల్లా కార్యదర్శి కే రాజన్న .న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి జే రాజు. పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కే లక్ష్మి. ఎం హరిత.బక్కన్న. రామ్ లక్ష్మణ్. ఎస్ గంగన్న. ఎస్ ఎన్ రెడ్డి. రగోతంత్తమ్ రెడ్డి. రఘు. కిరణ్. తదితరులు పాల్గొన్నారు.

**ఆరేపల్లి విజయ్ కుమార్ టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు**

# మిత్రునిఅంత్యక్రియలకు ఆర్థిక సహాయంఅందజేత

- **మిత్రుడు అనారోగ్యంతో అకాల మరణం**
- **పాడేమోసి మానవత్వాన్ని చాటుకున్న మిత్రులు**
- **1997-98 పదవ తరగతి బ్యాచ్ 20వేల ఆర్థిక సహాయం**

**బోథ్, డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి):** స్నేహానికన్న మిన్న లోకాన లేదురా. రక్త సంబంధాలు బంధుత్వం కంటే స్నేహానికి మించినది ఏది లేదు అని అంటారు. స్నేహితుని కుటుంబం ఎప్పుడూ బాగుండాలని కోరుకునేది స్నేహితులే. ఈ క్రమంలోనే తమ స్నేహితుడు అనారోగ్యంతో అకాల మరణం చెందడంతో తమతో పదో తరగతి వరకు కలిసి చదువుకున్న మిత్రుని కుటుంబానికి ఆర్థిక దన్నుగా నిలిచారు. ఒకసారి వివరాలు లోకి వెళ్తే బోథ్ మండలంలోని దన్నూరు బి గ్రామానికి చెందిన భుక శేఖర్ ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందుతూ మరణించారు. 1997-98 పదవ తరగతి విద్యార్థులు తమతో పాటుగా కలిసి చదువుకున్న మిత్రుడు అకాల మరణం చెందడంతో కలత చెందారు. దీంతో తమ మిత్రుని కుటుంబ పరిస్థితి తెలుసుకొని, మిత్రుని అంత్యక్రియలకు 20వేల ఆర్థిక సహాయం చేసి తమ పెద్దమనుషును చాటుకున్నారు. నిర్మల్



జిల్లా కేంద్రంలోని సోఫినగరంలో ఆయన అంతక్రియలలో మిత్రులు పాల్గొని పాడేమోసి మిత్రునిపై తమ ప్రేమను చాటుకున్నారు. భవిష్యత్తులో తమ మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం చేయడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని ఆ కుటుంబానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 97-98 సంవత్సరం పదవ తరగతి విద్యార్థుల మిత్రబృందం తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధుల కేటాయింపులో తప్పుల తడక

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,డిసెంబర్ 7 ,( ప్రజాజ్యోతి:** గ్రామపంచాయతీ ఎన్నికల విధుల కేటాయింపుల్లో అనేక తప్పులు తడకలు చోటుచేసుకున్నాయి.అధికారులు జిల్లాలో మూడు విడతలుగా నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ ఎన్నికల ఎన్నికలకు గాను ఉద్యోగులకు విధులను కేటాయించారు. విధుల కోసం తాజాగా ఉద్యోగ, ఉపాధ్యాయ వివరాలను సేకరించారు .కాని పాత జాబితాల ప్రకారమే విధులు కేటాయించాలని తెలుస్తోంది. ఇందులో అనేక తప్పులు చోటుచేసుకునే ఆరోపణలు ఉన్నాయి. నిర్మల్ జిల్లా నుండి బదిలీ అయి వేరే జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులకు, పదవీ విరమణ చెందిన ఉద్యోగులకు విధులు కేటాయించిన విషయం విస్మయం కలిగిస్తుంది .బదిలీ అయి విధులు కేటాయించ బడిబాట ఉద్యోగులు తమ ఈ



జిల్లాలో పనిచేయడం లేదని తమ సంబంధీకుల ద్వారా సమాచారం అందించినప్పటికీ కొందరు ఎంపీడీవోలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ మళ్లీమళ్లీ విధులకు హాజరు కాలేదని సమాచారం ఇస్తున్నట్లు తెలుస్తోంది. పదవీ విరమణ చెందిన కొందరు ఉద్యోగస్తులకు ఎన్నికలు విధులు కేటాయించడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తోంది. కాగా కొందరికి మొదటి విడతలో ఒక్కరికే రెండు మండలాల్లో విధులు కేటాయించి అయోమయానికి గురి చేశారని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు .ఇప్పటి కైన వెంటనే స్పందించి అధికారులు ఉద్యోగులకు విధుల కేటాయింపులో తప్పులు జరగకుండా చూడాలని పలువూరు కోరుతున్నారు .



# ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

**ఎన్నికల రాష్ట్ర పరిశీలకురాలు అయేషా మస్రాత్ ఖానం**

**ఖానాపూర్ డిసెంబర్7 (ప్రజా జ్యోతి) :** ఈనెల 11న జరగనున్న గ్రామపంచాయతీ సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేందుకు పోలింగ్ బూతుల వద్ద ఏర్పాట్ల వెంటనే పూర్తి చేయాలని గ్రామపంచాయతీ ఎన్నికల రాష్ట్ర పరిశీలకులు ఐయేషా మస్రత్ ఖానం ఆదేశించారు ఆదివారం నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయన్ని సందర్శించి పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ చేసిన తీరును ఆరా తీశారు పోస్టల్ బ్యాలెట్ తీరును పరిశీలించి పోలింగ్కు ఉపయోగపడే బాక్సులను పరిశీలించారు అనంతరం సుర్జాపూర్ లోని పోలింగ్ బూతులను పరిశీలించి బూతుల వద్ద విద్యుత్ సౌకర్యం తో పాటు ర్యాంపు సౌకర్యం ఉందా లేదాఅని అలాగె వికలాంగుల కోసం వీచర్లు ఏర్పాటు చేయాలని, పోలింగ్ సిబ్బందికి ఉపయోగపడే మరుగుదొడ్లు, త్రాగునీటి సౌకర్యం తదితర సౌకర్యాలపై ఎంపీడీవో రమాకాంతును అడిగి తెలుసుకున్నారు పోలింగ్ నిర్వహణకు సిబ్బందికి గాని వినియోగించుకునే ఓటర్లకు గాని ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ రత్నాకర్ రావు ఎన్నికల రిటర్నింగ్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఓటుతో ఆశీర్వదించండి.. పోటీతో అభివృద్ధి చేస్తా

**మామల డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి ):** పొన్కల్ గ్రామంలో గల 7 వ వార్డు అభ్యర్థి " పసుపుల నరసయ్య" ట గౌనుఊ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఏడవ వార్డు మహాశయులను కోరారు. 7వ వార్డులో ప్రచారంలో భాగంగా ప్రజలతో మాట్లాడుతూ




ఏడవ వార్డులో డ్రైనేజీ నిర్మాణం, త్రాగునీటి సమస్యలకు సత్వర పరిష్కారం, పచ్చదనం పరిశుభ్రతకు ఎల్లవేళల కృషి చేస్తానని, వీధి దీపాల ఏర్పాటు, కాలనీలో మౌలిక వసతులు కల్పించడం వంటి అభివృద్ధి పనులు చేపట్టడానికి ఏడవ వాడు మెంబర్ అభ్యర్థిగా ప్రచారం సాగుతోంది. ఏడవ వార్డు మెంబర్గా భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

# ఇందిరమ్మ కాలనీ (14 వారు) మొత్తం అభివృద్ధి ధ్యేయం గా పనిచేస్తా...

**మామడ డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి):** పోన్కల్ గ్రామంలో గల 14 వ వార్డు అభ్యర్థిగా నిమ్మతోట లహరి గంగారెడ్డి ( గౌను) గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని 14వ వార్డు మరియు ఇందిరమ్మ కాలనీ ప్రజలను కోరారు. కాలనీవాసులను ఉద్దేశించి మాట్లాడుతూ, కాలనీ



వాసులతో మమేకమై, విశ్వాసంతో పనిచేస్తానని తెలిపారు.యువకులు కాలనీ ప్రజలంతా తనను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. తన యొక్క ఆశయం గ్రామంలో 14వ వార్డు లో అన్ని విధాలైనా సౌకర్యాలు సమకూర్చడం, సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని ఆయన తెలిపారు. గెలిచిన తర్వాత కాలనీ ప్రజలందరితో కులాలకు అతీతంగా ఉంటూ తమ కుటుంబ సభ్యుని లాగా 14 వ వార్డులోని ప్రధాన సమస్యలన్నీటిని తీరుస్తానని , గౌను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు

# పెండింగ్ బిల్లుల చెల్లింపుల్లో లోపించిన పారదర్శకత

- జీవో 170 ప్రకారం ఇంటర్ లోకల్ డిప్యుటేషన్లు పూర్తి చేయాలి
- ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయించాలి
- ఎస్టీయూ టియస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుట్టు గజేందర్



**ఖానాపూర్ డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి )** ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లుల చెల్లింపుల్లో ప్రభుత్వ పరంగా ఆర్థిక శాఖకు పారదర్శకత లేదనీ ఎస్టీయూ టియస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుట్టు గజేందర్ అన్నారు. ఆదివారం ఖానాపూర్ మండలంలో పాత ఎల్లాపూర్ పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేసిన వద్దూరి సుదర్శన్ ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా పలు సమస్యల్లో పై మాట్లాడారు ప్రభుత్వం పీఆర్సీ నివేదికను తెప్పించుకొని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ మీటింగ్‌ను ఏర్పాటు చేసి ఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్ల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈహెచ్ఎస్ పథకాన్ని అమలు చేయాలన్నారు.ఉపాధ్యాయ సర్వీసు రూల్స్ సమస్యను పరిష్కరించి, రెగ్యులర్ ఎంఈవో, డిప్యూటీ ఈవో, డైట్ లెక్చరర్ పోస్టులకు పదోన్నతులివ్వాలని డిమాండ్ చేశారు. జీవో 190 ప్రకారం ఇంటర్ లోకల్ డిప్యుటేషన్ల ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఇందులో పాఠశాల విద్యాశాఖ హేతుబద్ధీకరణ పేరుతో ఖాళీ పోస్టులకు ఆంక్షలు విధించడం సరి కాదన్నారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని, దానికి అవసరమైన విద్యా హక్కు చట్టం సవరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పదవి విరమణ పొందిన సుదర్శన్ ను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్. భూమన్న యాదవ్, జె. లక్ష్మణ్, గోవింద్ నాయక్, టియుటిఎఫ్, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘ నాయకులు రవికాంత్, వాహిద్ ఖాన్, జాదవ్ వెంకట్ రావు, ఇర్ఫాన్ శేఖ్, రాజేష్ నాయక్, వెంకటేశ్వరరావు, ఆసూరి రమాదేవి, శ్రీనివాస్, బాలాజి, గంగాధర్, మంత్రరాజం శ్యామ కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో మరణించిన ఉపాధ్యాయుడికి పిఆర్టియు చేయూత



**ఆదిలాబాద్ టౌన్ డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి) :** అదిలాబాద్ పట్టణం ఖానాపూర్ యుపిఎస్ లో విధులు నిర్వహిస్తున్న వి.ప్రశాంత్ ఎస్జిటి ఇటీవలే రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తు మరణించడంతో వారి కుటుంబానికి పీఆర్టీయూ టీఎస్ అండగా నిలిచింది. ఆయనకు భార్య, రెండు సంవత్సరాల కూతురు కలదు. కుటుంబం ఆర్థికంగా చాలా బలహీన స్థితిలో ఉందని,ఈ అకస్మాత్ ఘటనతో కుటుంబం పూర్తిగా దిక్కుతోచని పరిస్థితిలో ఉండడంతో ,ఈ క్లిష్ట సమయంలో వారి కుటుంబానికి కొంచెమైనా అండగా నిలబడి, ధైర్యం, భరోసా కల్పించడానికి పి. ఆర్.టి. యు టి. ఎస్ జిల్లా శాఖ పక్షాన ఒక్క లక్ష పదకొండు వేలు విరాళాలు సేకరించి వారి కుటుంబానికి ఆదివారం వారి స్వగృహం శాంతి నగర లో అందించారు. జిల్లా అధ్యక్షుడు కొమ్ము కృష్ణ కుమార్ మాట్లాడుతూ అడగగానే సహకారం అందించిన ప్రతిఒక్కరికి పేరుపేరున ధన్యవాదములు, వారికి ఆ భగవంతుని కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో పిఆర్టీ యు గౌరవాధ్యక్షులు శ్రీ బి గోవర్ధన్, రాష్ట్ర అసోసి యేట్ అధ్యక్షురాలు శ్రీమతి జ్యోత్స్న, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాజు చోప్డే, మహేందర్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి పబ్బత్ రమేష్, భీంపూర్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రభాకర్, శ్రీనివాస్, సిరికొండ మండల ప్రధాన కార్యదర్శి సంజీవ్ కుమార్, జిల్లా ఉపాధ్యకులు అనిల్ కుమార్, మదన్ లాలా, మండల బాధ్యులు శివకుమార్, వినోద్, సంతోష్ పాల్గొన్నారు.

# శ్రీ ధర్మశాస్త్ర ఆరట్టు మహోత్స వానికి హాజరయిన బోథ్ ఎమ్మె ల్యే అనిల్ జాదవ్







**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 7, (ప్రజా జ్యోతి):** నిర్మల్ లోని కడ్తాల్ గ్రామంలో గల అయ్యప్ప స్వామి ఆల యంలో నిర్వహించిన శ్రీ ధర్మ శాస్త ఆరట్టు మహోత్సవ కార్య క్రమానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సం దర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆల యానికి విచ్చిన ఎమ్మెల్యే కి ఆ లయ సభ్యులు గురుస్వామి ఘనంగా సన్మానించి ఆశీర్వ దించారు. వీరితో పాటు పలు వురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మాజీ జెడ్పిటిసి ని పరామర్శించిన నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జ్ కూచాడి శ్రీహరి రావు

**లక్ష్మణ చాంద, డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాజా మాజీ జెడ్పీటీసీ ఓస రాజేశ్వర్ ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా ఈ విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జ్ కూచాడి శ్రీహరి రావు వారి నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. శ్రీహరిరావు తో పాటు నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్ నాయకులు నాగేష్ తదితరులు ఉన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఎటువంటి లోటుపాట్లు ఉండరాదు

**ఎన్నికల రాష్ట్ర పరిశీలకురాలు ఆయేషా మస్రాత్ ఖానం**



**లక్ష్మణ చాంద, డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి) :** ఈనెల 11వ తారీఖున జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియలో ఎటువంటి లోటు పాట్లు ఉండరాదని రాష్ట్ర ఎన్నికల పరిశీలకు రాలు అయేషా మస్రాత్ ఖానం అన్నారు. ఆదివారం రోజున మండల కేంద్రంలో గల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలోని పోలింగ్ కేంద్రాల బూతులను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణపై సంబంధిత అధికారులతో మాట్లాడుతు అవసరమైనన్ని బ్యాలెట్ పేపర్లను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలలో పగడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులకు సమాచారం అందించాలన్నారు. పోలింగ్ సిబ్బందికి ఉపయోగపడే మరుగుదొడ్ల, త్రాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. కౌంటింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాధా రాథోడ్, ఎంపీ ఓ నసీరుద్దీన్, ఎన్నికల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ ధర్మశాస్త్ర ఆరట్టు మహోత్స వానికి హాజరయిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 7, (ప్రజా జ్యోతి):** నిర్మల్ లోని కడ్తాల్ గ్రామంలో గల అయ్యప్ప స్వామి ఆల యంలో నిర్వహించిన శ్రీ ధర్మ శాస్త ఆరట్టు మహోత్సవ కార్య క్రమానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సం దర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆల యానికి విచ్చిన ఎమ్మెల్యే కి ఆ లయ సభ్యులు గురుస్వామి ఘనంగా సన్మానించి ఆశీర్వ దించారు. వీరితో పాటు పలు వురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అగ్నిప్రమాదంలో కాలిన ఇంటి ని పరిశీలించిన ఎమ్మెల్యే అని ల్ జాదవ్

**ప్రభుత్వం తరపున న్యాయం జరిగేలా కృషి చేస్తా**

**విద్యుత్ అధికారులకు ఫోన్ లో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదేశాలు**

**గుడి హత్నూర్, డిసెంబర్ 7, (ప్రజాజ్యోతి):** గుడిహత్నూర్ మండలంలోని తోషం తాండ గ్రామానికి చెంది న జాదవ్ గేను ఇళ్లు శనివారం షాట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్ర మాదం సంబవించి మొత్తం కాలిబూడిదయిన విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదివారం కాలి న ఇంటిని సందర్శించి పరిశీ లించారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లా డుతూ ప్రభుత్వం తరపున న ష్టపరిహారం అందేలా కృషి చే స్తానని, ఆందోళన చెందొద్దని ధైర్యం చెప్పారు.

# సిడబ్ల్యుసి తీర్మానంలో సైతం బీసీలకు రిజర్వేషన్ లు ఇస్తా మని చెప్పి మోసం చేశారు

**ఎమ్మెల్యే పాయల్ శంకర్**

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 7, (ప్రజా జ్యోతి):** బీసీలను మోసం చేసే విధంగా సిడబ్ల్యుసి లో సైతం కాంగ్రెస్ పార్టీ బీసీలకు రిజర్వేషన్ ఇస్తా మని చెప్పుకుందని, అయినా మోసం చేశారు అని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాన్ని నిర సిస్తూ హైదరాబాదులో ఆది వారం బీజేపీ ఆధ్వర్యంలో చేప ట్టిన నిరసన కార్యక్రమంలో ఎ మ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొ ని మాట్లాడారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పలు సమా వేశాల్లో చాలా గొప్పగా మాట్లా డారని, తనను ఒక బీసీ బిడ్డ గా భావించాలని ప్రతి సమావే శంలో పేర్కొన్నారని తెలిపారు. రాష్ట్రంలోని బీసీ ప్రజలు, తె లంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ బీసీలను ఏ విధంగా మోసం చే స్తోందో గమనించాలని అన్నా రు. ఇప్పటికే గ్రామ పంచాయ తీ ఎన్నికల్లో గ్రామాలకు వెళ్తు న్న కాంగ్రెస్ నేతలను ప్రజలు ఛీ కొడుతున్నారని అన్నారు. ప్రజ లను మోసం చేస్తున్న కాంగ్రెస్ కుట్రను ఎప్పటికప్పుడు ప్రజల కు తెలియజేయాల్సిన బాధ్య త తమపై ఉందని అన్నారు.




# బిఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరిన తాజా మాజీ జెడ్పిటిసి

**పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికిన బోరంచు శ్రీ కాంత్ రెడ్డి, గండ్రత్ సుజాత**

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 7, (ప్రజా జ్యోతి):** ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవం త్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతు న్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలోకి వలసలు జోరందుకు న్నాయి. ఆదివారం తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్ర ధాన కార్యదర్శి గండ్రత్ సుజా త ల సమక్షంలో బిఆర్ ఎస్ పార్టీ తాజా మాజీ జెడ్పిటిసి న ల్ల వనిత – రాజేశ్వర్ వారితో పాటు ముఖ్య నాయకులు మోసిన్, దోసలి సంతోష్, కల గటు గంగన్న, సునీల్, ఎరా గం గన్న, రొడ్డ ప్రదీప్ తో పాటు దాదాపు 50 మంది కార్యకర్త లు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి, గండ్రత్



సుజాత లు వారికీ పా ర్టీ కండువా కప్పి పార్టీలోకి ఆ హ్వానించారు. ఇటీవల ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదిలా బాద్ జిల్లాకు వరాల జల్లు కురి పించడంతో పాటు, ఆరు గ్యా రెంటీల అమలు, మహిళలకు ఇస్తున్న ప్రాధాన్యతకు ఆకర్షితు లై చేరుతున్నట్లు తెలిపారు.

# చించోలి సర్పంచ్ ను అభినం దించిన ఎంపీ గోడం నగేష్

**ఇచ్చోడ, డిసెంబర్ 7, (ప్రజా జ్యోతి):** ఇచ్చోడ మండలంలో ఆదర్శం గా నిలిచిన చించొలి గ్రామ పం చాయతీ ప్రజలు రెండవ సారి సర్పంచ్‌ను పంచాయతీ పాలకవర్గంను ఏకగ్రీవం చేసి తమ ఐక్యతను బాహ్య ప్రపంచానికి మరోసారి చాటి చెప్పారు. ఇ చ్చోడ మండలం చించొలి గ్రా మ పంచాయతీ సర్పంచ్‌గా పెందూర్ కవిత సర్పంచ్‌గా ఏ కగ్రీవంగా ఎన్నుకున్నారు. గతం లో పెందుర్ శంకర్ ను సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామ పంచాయతీ ప్రజలు ఈసారి మహిళా రిజర్వేషన్ రావడంతో శంకర్ భార్య ను ఎన్నుకొని రెండవ సారి కూడా ఆ కుటుం బానికి ఏకగ్రీవంగానే ప్రాధాన్య తనిస్తూ తమ ఐక్యతను చాటి చెప్పారు చించొలి గ్రామ ప్రజలు. ఈ సందర్భం గా ఆదిలా బాద్ పార్లమెంట్ సభ్యుడు గోడం నగేష్ నూతనంగా మరో సారి ఏకగ్రీవంగా ఎన్నికైన పెందూర్ కవిత శంకర్



దంపతులను అభినందించారు. ఆదివారం చించోలి గ్రామంలో వారిని శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు మాజీ సర్పంచ్‌లు పెందూర్ తులసి రాం, భీం రావ్ తది తరులు పాల్గొన్నారు.

# ఘనంగా గోదా కృష్ణ మందిరంలో మండల పూజ


**ఖానాపూర్ డిసెంబర్ 7( ప్రజా జ్యోతి):** ఖానాపూర్ మండలంలో ఆధ్యాత్మిక గురువులు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా 40 రోజుల క్రితం ప్రారంభమైన విద్యానగర్లో గల గోదా కృష్ణ మందిరంలో మండల పూజ వైభవంగా జరిగింది సందర్భంగా గోదాగోష్టి ఈ క్రతువులను వేద పండితులు కిషోర స్వామి ,రామకణ్ణన్ లు విష్వక్సేన ఆరాధన ,పుణ్యాహవచనం శాస్త్రోక్తంగా జరిపి ంచారు పంచసూక్త హెూమం జరిపించి నవకలశ స్నప్న తిరుమంజనం సంప్రదాయంగా సిద్ధంగా జరిపించారు దర్మ పరిరక్షణకు ,హిందుదర్మ సంరక్షణకు కంకణబద్దులు కావాలని ఆగమ పండితులు భక్తులకు తెలిపారు .ఆల యాల పరిరక్షణతోనే హిందు దర్మం ముడిపడి వుందని పేర్కోన్నారు. అన్యమత మార్పిడిని తిప్పి కోడుతూ సనాతన ధర్మం కాపాడుకోవాలని పలు విషయాలు వివరించారు. రానున్న ధనుర్మాస ఉత్సవాలను సామూహికంగా విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో



పండితులు చకరవర్తుల శశాంక్, కోవెల శ్రీనివాసాచార్య, సేనాపతి కృష్ణ చంద్ర ,ఆలయ నిర్వాహకులు వెంకట రమణాచార్య కల్వకుంట శ్రీనివాస్ రావు ,మహేందర్ గోధా గోష్టి సభ్యులు ధర్మకర్తలు భక్తులు తదితరులు పాల్గోన్నారు

# నర్మదేశ్వర దర్శనంకు పోటెత్తిన భక్తులు

**బోథ్, డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి) :** బోథ్ మండలంలోని గ్రామపంచాయతీ పరిధిలోనున్న కైలాస్ టెక్డి ఆలయంలో నర్మదేశ్వరునికి లింబాజీ మహారాజ్ ఆధ్వర్యంలో అభిషేక హారతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని పలు గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మొక్కుల్ని తీర్చుకున్నారు. ఈ సందర్భంగా లింభాజీ మహారాజ్ ఆ పరమశివుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ఆ శివుని వేడుకున్నట్లుగా తెలిపారు.అలాగే భక్తి భావనను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవడం మూలంగా సుఖశాంతుల తో జీవించవచ్చని పేర్కొన్నారు.





# కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు





**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మం డలం నిరాలలో బీజేపీకి షాక్ తగిలింది. ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీ నివాస రెడ్డి ఆహ్వానం మేరకు ఆదివారం మాజీ బీజేపీ యం పీటీసీ చౌదరి వైష్ణవి చంద్రకాం త్ తో పాటు వారి ఆధ్వర్యం లో పెద్ద ఎత్తున బీజేపీ కార్యక ర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదిలాబాద్ పట్టణంలోని ప్ర జాసేవాభవన్ లో జరిగిన చేరి కల కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ కార్యదర్శి బీఎ స్పీ శర్మ, అడ్వకేట్లు కాప్సే రవి, రాహుల్ వాఘ్మారే, డాక్టర్ కిర ణ్, కంది శ్రీనివాస రెడ్డి సమక్షం లో కాంగ్రెస్ లో చేరారు. అలాగే ఆదిలాబాద్ రూరల్ మండలం కుంభఝురి శివఘాట్ నుండి స ర్పంచ్ అభ్యర్థి బీఆర్ ఎస్ నుం డి కాంగ్రెస్ లో చేరారు. ఆయన తో పాటు పెద్ద సంఖ్యలో పలు వురు బీఆర్ఎస్ కార్యకర్తలు చేరారు. వీరితో పాటు జైనథ్ మండలం బాలాపూర్ సర్పంచ్ అభ్యర్థి రావుత్ అచ్యుత్ ఆధ్వ ర్యంలో గ్రామస్తులు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. కాంగ్రె స్ పార్టీలో చేరేందకు వచ్చిన అందరికి కంది శ్రీనివాస రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. కాంగ్రెస్ ప్రభు త్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫథకాలు , అభివృద్ధి కంది శ్రీని వాస రెడ్డి సేవాగుణం, అందరి ని కలుపుకుపోయే తత్వం చూ సి పార్టీలో చేరినట్టు వారు తెలి పారు. అనంతరం కంది శ్రీనివా స రెడ్డి మాట్లాడుతూ పల్లెలే దే శానికి పట్టుకొమ్మలని పల్లెలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్ర, దేశ ప్రగతి సాధ్యపడుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అండదండలతో గ్రామాలన్ని అభివృద్ధి చేసు కుందామన్నారు. అన్ని గ్రామ పంచాయితీలలో కాంగ్రెస్ బల పరచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకోవాలని, అందరు విజయం కోసం కృషి చేయా లని కోరారు. ఎప్పుడు ఎలాం టి అవసరమొచ్చినా తాను అండగా ఉంటానని అందరం కలిసి గ్రామ సమస్యలను పరి ష్కరించుకొని అభివృద్ధి దిశగా పయనింప చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో గిమ్మ సంతోష్ రావు, మునిగెల విటల్,,చరణ్ గౌడ్ ,లోక ప్రవీణ్ రెడ్డి,పోరెడ్డి కిషన్, శ్రీలేఖ, ఆవుల వెంకన్న, కొండూరి రవి, దిలీప్, మనోజ్, నర్ర విఠల్, తమ్మల చందు, నా రాయణ రెడ్డి, నరేష్, లంక సు దర్శన్,సంటెన్న,సాగర్,రఫీక్,భాస్కర్ ,తుకారం,ఖయ్యూమ్ తదితరులు పాల్గొన్నారు.

# కులం పేరుతో దూషించిన వ్యక్తిపై అట్రాసిటీ కేసు నమోదు

- అక్రమంగా దుకాణాలను మూ సివేయాలని బెదిరించిన ఐదు గురిపై కేసు నమోదు
- చట్టాన్ని చేతిలోకి తీసుకునే అధికారం ఎవరికి లేదు
- ఎలాంటి సమస్యలకైనా పోలీ సుల దృష్టికి తీసుకురావాలి
- ఇదే సంఘటనలో ఇరు వర్గా లపై కేసులు నమోదు
- ఇచ్చోడ ఎస్ హెచ్ ఓ సిఐ బం డారి రాజు



**ఇచ్చోడ, డిసెంబర్ 7, (ప్రజా జ్యోతి):** కులం పేరుతో దూషించిన వ్య క్తి పై అట్రాసిటీ కేసు నమోదు చేయడం తో పాటు అక్రమం గా దుకాణాలు మూసి వేయా లని బెదిరించిన ఐదు గురి పై కేసు నమోదు చేసినట్లు ఇచ్చో డ ఎస్ ఎచ్ ఓ సిఐ బండారి రా జు తెలిపారు. చట్టాన్ని చేతిలో కి తీసుకొనే అధికారం ఎవరికీ లేదని, ఎలాంటి సమస్యల కై నా పోలీసుల దృష్టికి తీసుకు రావాలని, ఇదే సంఘటన ఇరు వర్గాల పై కేసులు నమోదు చే చసినట్లు శనివారం సిరిచెల్మ గ్రామం లో రాత్రి 8:30 గంటల సమయంలో అంబేద్కర్ విగ్ర హం వద్ద అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కొవ్వొత్తులు వెలి గిస్తున్న సమయంలో నిందితు డు జంగిలి లస్మయ్య అక్కడ ఉన్న వారిని కులం పేరుతో అంబేద్కర్ ను దూషించడంతో నిందితునిపై ఎస్సీ ఎస్టీ అట్రా సిటీ కేసు నమోదు చేయడం జరిగిందని ఇచ్చోడ ఎస్హెచ్ఓ సిఐ బండారి రాజు తెలియజేశారు. ఈ ఘటనపై ఈరోజు నిరసన వ్యక్తం చేస్తూ కొందరు వ్యక్తులు బలవంతంగా దుకాణాలకు చేరబడి అక్రమంగా వాటిని మూసి వేయడం జరిగింది. ఈ ఘటనపై ఫిర్యాదు మేరకు ఐదుగురిపై రెండవ కేసు నమోదు చేయడం జరిగిందని ఇచ్చోడ ఎస్హెచ్ఓ తెలిపారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే అధికారం ఎవరికి లేదని, ఎలాంటి అవసరమైన డయల్ 100 ద్వారా పోలీసు సహాయాన్ని సంప్రదించాలని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజల జీవన విధానాన్ని అడ్డంకులుగా అంతరాయం కలిగించే ప్రయత్నం చేసిన వారిపై పోలీసు చర్యలు తప్పవని హెచ్చరించారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఫోటోగ్రాఫర్ కి ఆర్థిక సాయం



**బోథ్, డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి):** రోడ్డు ప్రమాదంలో గాయపడిన సోనాల మండలానిఈ చెందిన ఫోటోగ్రాఫర్ రంజిత్ కు ఆర్థిక సహాయం అందజేసిన తెలంగాణ రాష్ట్ర ఫొటోగ్రఫీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుల ఆదేశాల మేరకు ఆదిలాబాద్ జిల్లా ఫొటోగ్రఫీ యూనియన్ అధ్యక్షులు దొడ అశోక్ మరియు బోథ్ సోనాల మండలాల ఫొటోగ్రఫీ అధ్యక్షులు బుస లక్ష్మణ్ చేతుల మీదుగా గాయపడ్డ బాధితులకు 10వేల రూపాయల చెక్ ను అందించారు.. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి హరికృష్ణ, కోశాధికారి సంతోష్. ఉపాధ్యక్షులు ప్రవీణ్ సంయుక్త కార్యదర్శి విశాల్. లిబోథ్ సోనాల మండల యూనియన్ సభ్యులు ప్రధాన కార్యదర్శి ముప్కాల రాజేశ్వర్. కోశాధికారి కడెర్గుల గణేష్ తదితర ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు



# ఊపందుకున్న పల్లెల్లో సర్పంచ్ ఎన్నికల ప్రచారం

- వింత హామీలతో అభ్యర్థులు విచిత్రంగా చోద్యం చూస్తున్న ఓటర్లు

**ఖానాపూర్ డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి):** మొదటి విడుదల ఖానాపూర్ ప్రాంతంలోని ఖానాపూర్, ఖానాపూర్ కడెం పెంబి దస్తురాబాద్ మండలాలలో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ సమీపి స్తుండడంతో పల్లెల్లో ఎన్నికల ప్రచారం ఊపందుకుంటోంది. పోటాపోటీగా అభ్యర్థులు ముమ్మ రంగా ప్రచారం చేస్తు ఇంటింటికి తిరుగుతూ తమకే ఓటు వేయాలంటూ వేడుకుంటున్నారు. అమలుకు సాధ్యం కానీ ఇంత హామీలు ఇచ్చి ఓటర్లను విచిత్రంలో పడవేస్తున్నారు తాను గెలిస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని, గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటానని అనడం సహజ వాగ్దానం. దఅయితే ఎమ్మెల్యే, ఎంపీ,స్థాయిలో ఓటర్లను మభ్య పెట్టేందుకు ఆడపిల్ల పుడితే 5వేలు ఫిక్స్ డిపాజిట్ కుటుంబంలో ఎవరైనా మరణిస్తే దహన సంస్కారాలకు 5వేలు అర్హులైన ప్రతి ఒక్కరికి వితంతు, వికలాంగులు, వృద్ధాప్య పింఛన్లు ఇప్పిస్తామని చదువుకునే విద్యార్థులకు గ్రామాల్లో లైబ్రరీలు నిర్మించి పోటీ పరీక్షల నోట్స్ అందిస్తామని పార్కులు జిమ్ములు ప్రతి నెల గ్రామసభలు నిర్వహించి గ్రామ సమస్యలు అప్పటికప్పుడే పరిష్కరిస్త మని వాగ్దానాలు గుప్పిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో సాధ్యం కాని హామీలిస్తూ ఓటర్లను ఆకర్శించేందుకు వినూత్నమైన రీతులలో యత్నిస్తున్నారు. 11 తారీఖు గురువారం పోలింగ్ దగ్గర ఉండడంతో కుల సంఘాలు యువజన సంఘాలు విడిసి పెద్దలను కలుసుకొని విందు వినోదాలు ఇస్తూ అభ్యర్థుల ప్రచారం చేస్తున్న దరిమిలా గెలుపు ఓటమిలో ఎవరిని వరిస్తాయో వేచి చూడాల్సిందే పార్టీ సింబల్ లేకుండా ఎన్నికలు జరుగుతున్న ఫలానా అభ్యర్థి ఫలానా పార్టీ బలపరుస్తున్న సందర్భంగా అధికార కాంగ్రెస్ బిజెపి,బిఆర్ఎస్ పార్టీలతో పాటు పోటీ చేస్తున్న వ్యక్తులకు ప్రచారానికి మద్దతులు పలుకుతున్నారు

# దస్తురాబాద్ గ్రామ ప్రాంతంలో సంచరిస్తున్న పులి

- అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారుల హెచ్చరిక



**ఖానాపూర్ (దస్తురాబాద్) డిసెంబర్ 7( ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పాత తాలూకాలోని దస్తూరాబాదు మండల అడవి ప్రాంతాల్లో పులి సంచరిస్తుందని ఈ మండలంలోని సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ హెచ్చరికలు జారీ చేసింది గత నాలుగు రోజుల క్రితం ఇంధన్ పల్లి అటవీ ప్రాంతం నుండి దస్తురాబాద్ మండల అడవిలోకి ప్రవేశించిందని అధికారులు స్పష్టం చేశారు దీంతో మండల పరిసర ప్రాంతాల గ్రామ ప్రజలతో పాటు దస్తూరాబాద్ మండల కేంద్రం నుండి ముఖ్య రహదారి గుండా కడం,ఖానాపూర్ మండలాలతోపాటు ఇంధన్ పల్లి చౌరస్తా నుండి ఉట్నూర్ ప్రాంతానికివెళ్ళే ప్రయాణికులు భయాందోళనకు గురి అవుతున్నారు అయితే ముఖ్య రహదారిలో కాకుండా దస్తూరా బాద్ అటవీ సమీప గ్రామాల్లోని పులి సంచరిస్తుందన్న అటవి శాఖ హెచ్చరికలు భాగంగా ప్రజలు పశువుల కాపర్లు జాలర్లు విచ్చలవిడిగా తిరగకుండా జాగ్రత్త వహించి పులి బారిన పడకుండా కాపాడుకోవాలని అన్నారు పంట పొలాలకు విద్యుత్ తీగలరని అమర్చరాదని కోరారు త్వరలోనే పులి జాడల్ని తెలుసుకొని ప్రజలకు భయభ్రాంతులను తొలగిస్తామని అటవి శాఖ అధికారులు తెలిపారు

# సత్ఫలితాలు ఇస్తున్న షీ టీం అవగాహన కార్యక్రమాలు

- షీ టీం అవగాహనతో రెండు బాల్యవివాహాల నిలిపివేత
- మావల మండలంలో జరిగిన ఘటన
- షీటీం సభ్యులకు స్వచ్ఛందంగా సమాచారం అందజేస్తున్న విద్యార్థులు
- అభినందించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్
- షీ టీం ఇన్చార్జ్ బి సుశీల

**మావల, డిసెంబర్ 7,( ప్రజా జ్యోతి):** మహిళలకు జరుగుతున్న అ న్యాయాలపై, అక్రమాలపై చై తన్యం చేసేందుకు నిర్వహిస్తు న్న షీ టీం అవగాహన సదస్సు లు సత్ఫలితాలు ఇస్తున్నాయి. షీ టీం అవగాహనతో ఇదివర కు రెండు బాల్య వివాహాలను సైతం నిలిపివేశారు. శనివారం ఉదయం ఆదిలాబాద్ షీ టీం బృందం మావల మండలంలో ని ఒక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బాల్య వివాహా లపై, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ల పై, విద్యార్థినుల పట్ల జరుగు అఘాయిత్యాలపై, అవమా నాలపై, వేధింపులపై అవగాహ న కార్యక్రమం చేపట్టారు. ఆది లాబాద్ షీ టీం బృందం ప్రతీ రోజు జిల్లాలోని హాట్ స్పాట్స్ లు మహిళల పట్ల జరుగు నే రాలను అదుపు చేస్తూ,పాఠ శాలలు, కళాశాలలు, గ్రామా లను సందర్శిస్తూ యువతుల కు, మహిళలకు, విద్యార్థినిలకు నేరాల పట్ల అవగాహన కల్పి స్తూ చైతన్య పరుస్తుంది. ఇందు లో భాగంగానే మావల పోలీస్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న ఒక పాఠశాల లో అవగాహన లో విద్యార్థులకు తమ పాఠ శాల స్నేహితురాలు ఇద్దరూ వి ద్యార్థులకు బాల్యవివాహాలు నిశ్చయమైన విషయాన్ని తెలి యజేయడంతో, వెంటనే అప్ర మత్తమైన షీ టీం బృందం వి ద్యార్థినుల వివరాలను తెలు సుకొని, జిల్లా సి డబ్ల్యూసి వారి సమక్షంలో, విద్యార్థినిల కుటుంబ సభ్యులకు బాల్యవివా హాలను చేయడం నేరమనిఅ వగాహన కల్పించడంతో, చైత న్యవంతులైన తల్లిదండ్రులు బాల్య వివాహాలను నిలిపివేశారు. షీటీం సభ్యులు అవగాహ న చేపట్టడంతో విశేష స్పందన వస్తుందని, షీ టీం బృంద స భ్యుల అవగాహన కార్యక్రమంలో సత్ఫలితాలు లభిస్తున్నా యని, ఈ విషయంపై షీ టీం బృంద సభ్యులను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ప్ర త్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో షీటీం బృంద సభ్యులు ఎఎస్ఐ సుశీల హెడ్ కానిస్టేబుల్ వాణిశ్రీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాంపూర్ కాలనీలో అయ్యప్ప స్వాముల నగర సంకీర్తన

**నేడు 8 న జిల్లా స్థాయి అయ్యప్ప స్వాముల మహా సంగమం**

**మంచిర్యాల, 7, డిసెంబర్( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ కాలనీలో ప్రగతీ స్టేడియంలో ఈ నెల 8న సోమవారం జిల్లా స్థాయిలో జరగనున్న అయ్యప్ప స్వాముల మహా సంగమం, మండల మహా పడి పూజను పురస్కరించుకొని ఆదివారం శ్రీరాంపూర్‌లో పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు నగరగ సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచారసభ(ఏబీఏపీ) శ్రీరాంపూర్ శాఖ అధ్యక్షుడు బొడ్డు లక్ష్మణ్, గౌరవ సలహాదారు సాదు వీరబద్రస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ వంగ శివకుమార్, ఉపాధ్యక్షుడు చకిలం శ్రావణ్, ప్రధాన కార్యదర్శి బాస్కరి రాజేశం ఆద్వర్యంలో శ్రీరాంపూర్ కాలనీ భక్తాంజనేయాలయం నుండికాలనీ నుంచి అయ్యప్ప స్వాములు అయ్యప్ప, గణపతి, కుమారస్వామిల చిత్రపటాలతో కాలనీ పుర వీదుల్లో అయ్యప్పస్వామి నామస్మరణ కీర్తనలు, భక్తి గీతాలతో నగర సంకీర్తన చేశారు. ఈ సందర్భంగా గురుస్వామి బొడ్డు లక్ష్మణ్ మాట్లాడుతు, ఈ నెల 8న సోమవారం శ్రీరాంపూర కాలనీ కాలనీప్రగతీ స్టేడియంలో కేరళకు చెందిన సంజీవ సంభూద్రి గురుస్వామిచే జిల్లా స్థాయిలో అయ్యప్ప స్వాముల మహా సంగమం, మహా మండల పడిపూజా జరుగుతుందన్నారు. అలాగే పాప ప్రక్షాలనకు అయ్యప్ప స్వాములచే అగ్ని గుండాల్లో నడిపించడం (ప్రవేశం) జరుగుతుందని తెలిపారు . నగర సంకీర్తనలతో ప్రజల్లో ఆధ్యాత్మికత భక్తి భావం పెంపొందించి సన్మార్గంలో నడిచేలా కృషి చేస్తున్నామన్నారు. లోక కళ్యాణార్ధం, శ్రీరాంపూర్



ఏరియా ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, సింగరేణి మరింత అభివృద్ధి చెంది అందరికీ ఉపాధి కల్పించాలని కోరుతు సామూహికంగా పడి పూజ నిర్వహించడం జరుగుతుందని వివరించారు. వాడ వాడల అయ్యప్ప స్వామి దీక్షా ప్రాముఖ్యతను వివరించుతున్నామన్నారు. పడి పూజకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని విజ్ఞప్తి చేశారు. ఈ పూజకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ శ్రీరాంపూర్ ఏరియా కార్యదర్శి పదాల లింగయ్య, ఉపాధ్యక్షులు అప్పయ్య, సుంకెనపెల్లి రాజేందర్, పొదిల్ల ప్రసాద్, కేతిరెడ్డి భరత్రెడ్డి, కార్యదర్శి ముల్లల్ల రవికృష్ణ, హరీష్, మెడవేణ చందర్, మహేష్ కిరణ్, గుగ్లోత్ రవి, సురేందర్, దాసరి నవీన్, కళ్యాణ్, తల శివ, కుమారస్వామి, ఆర్ మధు, వనమాల సత్యనారాయణ, రావి శ్రీనివాస్, దాసరి, సీహెచ్ సదానందం, వేణు, ఆన్నారి హరీష్, సందినేని సతీష్, జక్కెన రమేష్, ఆడెటి అశోక్, మాటూరి వంశీ, పాములపర్తి సత్యనారాయణ, వినోద్కుమార్, స్వాత్మిక్, పాల్గొన్నారు.

# గుట్టుచాటుగా అక్రమ కట్టడాలు..

**చెన్నూరు డిసెంబర్ 07(ప్రజాజ్యోతి)** మున్సిపల్ నిబంధనలను తుంగలో తొక్కి అధికారపార్టీకి చెందిన ఓ మైనార్టీ నేత గుట్టుచాటున అక్రమ నిర్మాణం చేపడుతున్నాడు. పట్టణంలోని మేర వాడలో గల వాడ పోచమ్మ ఆవరణలో ఎలాంటి అనుమతులు లేకుండానే యదేశ్చగా ఓ నిర్మాణం చేపడుతూ మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత మున్సిపల్ పాలకవర్గంలో అట్టి మైనార్టీ నేత భార్య కో ఆప్షన్ సభ్యురాలుగా ఉన్న సమయంలోనూ లంబాడిపల్లి రోడ్డు సమీపంలో ఓ నిర్మాణం చేపట్టగా అప్పటి మున్సిపల్ అధికారులు మామూలుగానే తీసుకోగా నేడు అదే సిద్ధాంతాన్ని పాటిస్తూ గుట్టుచప్పుడు కాకుండా అనుమతులు లేని ఓ నిర్మాణం చేపడుతున్నాడని, మున్సిపల్ పరిధిలో ఎవరైనా సామాన్యులు మున్సిపల్ అధికారుల అనుమతులు లేకుండా చిన్న నిర్మాణం చేపడితేనే తక్షణ చర్యలు చేపడుతున్న మున్సిపల్ అధికారులు అట్టి అధికారపార్టీ నేత చేపడుతున్న అక్రమ నిర్మాణాన్ని చూసిచూడనట్లు వదిలేస్తున్నారా లేక మామూలుగానే తీసుకున్నారనే అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా అధికారపార్టీ నేత చేపడుతున్న అక్రమ నిర్మాణాన్ని తొలగించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# చివరి దశ పంచాయతీ ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎంసీసీ కొనసాగుతుంది

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 7, (ప్రజా జ్యోతి):** జిల్లాలో గ్రామ పంచాయతీ ఎ న్నికలు మూడు దశల్లో జరు గుతుండడంతో, చివరి దశ ఎ న్నికలు పూర్తయ్యే వరకూ జి ల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్త నా నియమావళి (ఎంసీసీ) అ మల్లో ఉంటుందని జిల్లా కలెక్ట ర్ రాజర్షి షా స్పష్టం చేశారు. ఒక గ్రామంలో పోలింగ్ పూర్త యిందని మాత్రమే ఎంసీసీ ఎ త్తి వేయబడదని, సర్పంచ్, ఉ పసర్పంచ్ వంటి పరోక్ష ఎన్నిక లు పూర్తిగా ముగిసే వరకు ఎం సీసీ కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఎన్నికైన సభ్యులకు ఈ విషయాన్ని స్పష్టంగా తెలి యజేయాలని, విజయోత్సవ ర్యాలీలు, పబ్లిక్ మీటింగులు, ప్రకటనలు, అభివృద్ధి హామీలు వంటి చర్యలను తక్షణమే ని రోధించాలని సంబంధిత రిట ర్నింగ్ ఆఫీసర్లకు కలెక్టర్ ప్రత్యే క ఆదేశాలు జారీ చేసినట్లు తె లిపారు. ఎన్నికల సమయంలో పార్టీ ర్యాలీలు, కార్యక్రమాలు, అభివృద్ధి ప్రకటనలు స్పష్టమై న ఎంసీసీ ఉల్లంఘనేనని కలె క్టర్ గుర్తుచేశారు. జిల్లాలో శాం తి యుత, పారదర్శక ఎన్నికల నిర్వహణకు ప్రజలు సహకరిం చాలని ఆయన కోరారు. ఎక్క డైనా నిబంధనలు ఉల్లంఘించి నట్లు గమనించిన వెంటనే సం బంధిత ఎన్నికల అధికారులకు సమాచారం ఇవ్వాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# తపస్ మంచిర్యాల జిల్లా కమిటీ ఏకగ్రీవం



**మంచిర్యాల, 7, డిసెంబర్ ( ప్రజా జ్యోతి ):** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం " తపస్ " రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సమావేశం మంచిర్యాల తపస్ జిల్లా కార్యాలయం శ్రీ సరస్వతీ శిశు మందిర్ లో ఆదివారం జరిగింది. ఇటీవల నూతనంగా ఎన్నికైన 15 మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కలిసి ఎన్నికల అధికారి కటకం శ్రీనివాస్, పరిశీలకులుగా యశ్వంతరు వెంకటేష్, వీరమల్ల వెంకటరమణ రావు ల సమక్షంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా బగ్గని రవికుమార్ మరియు భారతీ అశోక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర ఎన్నికల అనంతరం జిల్లా పూర్తిస్థాయి కమిటీ ఏర్పాటు జరుగుతుందని ఎన్నికల పరిశీలకులు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి బండి రమేష్, రాష్ట్ర అకడమిక్ కో కన్వీనర్ విద్యాసాగర్, జిల్లా మాజీ అధ్యక్షులు సయింపు శ్రీనివాసరావు తపస్ జిల్లా నాయకులు చీర సమ్మయ్య, రమాదేవి, నీలేశ్ కుమార్ అయిందాల నాగేందర్, మోకెనపల్లి శ్రీనివాస్ మండల నాయకులు పాల్గొన్నారు.

## వాంకిడి గ్రామ అభివృద్ధికి కట్టుబడి పనిచేసే నాయకుడిగా దుర్గం దుర్గాజీ



**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 7 ప్రజా జ్యోతి:** వాంకిడి గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి దుర్గం దుర్గాజీ బరిలోకి దిగడంతో గ్రామ రాజకీయాలు మరింత కదిలాయి. ప్రజా సేవకుడిగా, గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేయడానికి సిద్ధమని దుర్గాజీ ప్రకటించారు. "ప్రగతికి తొలి అడుగు దుర్గం దుర్గజీకి మీ ఓటు!" అనే నినాదంతో ఆయన ప్రచారం సాగుతోంది. గ్రామ అభివృద్ధి, శుద్ధి నీటి సరఫరా, రహదారుల మెరుగుదల, పేదల సంక్షేమం వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటానని దుర్గాజీ స్పష్టం చశారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇస్తున్నారు. యువత, మహిళలు, పెద్దలు భాగస్వామ్యమవుతున్న ప్రచారంతో దుర్గాజీ పోటీలో మరింత బలం సంతరించుకుంటున్నట్లు స్థానిక వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న వేళ, దుర్గం దుర్గాజీ ప్రచారం గ్రామంలో చర్చనీయాంశమైంది.

## డబ్బా గ్రామంలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్



**చింతలమానేపల్లి:డిసెంబర్ 7.(ప్రజాజ్యోతి):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం డబ్బా గ్రామంలో ఎక్స్ రోడ్ కొమురం భీం చౌరస్తా నుండి బస్టాండ్ వరకు పోలీసులు ప్రత్యేక బలగాలు బారి సంఖ్యలో వీధులగుండా ఫ్లగ్ మార్చ్ నిర్వహించారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు అందరూ సహకరించాలని ఎస్ఐ ఇస్లావత్ నరేష్ సూచించారు. వ్యక్తిగత దూషణలు పార్టీలు బలోపేతం చేసిన అభ్యర్థుల మధ్య గొడవలు లేకుండా శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేలా ప్రజలు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లు ఇస్లావత్ నరేష్, చంద్రశేఖర్, సురేష్, సర్ధార్ పాషా పోలీస్ సిబ్బంది, పోలీస్ ప్రత్యేక బలగాలు పాల్గొన్నారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఏసీపీ.

**జన్నారం,డిసెంబర్7(ప్రజాజ్యోతి):** పంచాయతీ ఎన్నికలలో భాగంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా , ముందస్తు గా జన్నారం మండలంలోని వివిధ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఆదివారం మంచిర్యాల ఏసీపీ ప్రకాశ్ పరిశీలించారు. మండలంలోని సమస్యాత్మక కేంద్రాల గురించి ఆరా తీశారు. మండలంలోని బంగారుతాండా, కవ్వాల్, రేండ్లగూడ గ్రామాలలో సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి, ఆ గ్రామాల్లో పర్యటించారు. ఎన్నికలు ప్రశాంత వారవరణంలో జరిగేలా , ఎలాంటి గొడవలకు తావు లేకుండా అప్రమత్తంగా ఉండాలని ఏసీపీ సూచించారు. సిబ్బందికి పలు సూచనలను ఇచ్చారు. ఆయన వెంట లక్సెట్టిపేట సీఐ రమణమూర్తి, ఎస్సై అనూషలు ఉన్నారు.




# సింగరేణికి అనుబంధ సంస్థలుగా సింగరేణి గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్, సింగరేణి గ్లోబల్ లిమిటెడ్

**మంచిర్యాల, 7,డిసెంబర్ ( ప్రజా జ్యోతి):** సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా గ్రీన్ ఎనర్జీ మరియు క్రిటికల్ మినరల్స్ రంగంలోకి ప్రవేశిస్తున్న నేపథ్యంలో రెండు కొత్త అనుబంధ సంస్థల ఏర్పాటుకు పేర్లను రిజర్వు చేయించింది. దేశ విదేశాల్లో చేపట్టనున్న సోలార్ విద్యుత్తు తదితర పునరుత్పాదక విద్యుత్తు ప్లాంట్ల నిర్వహణ కోసం సింగరేణి గ్రీన్ ఎనర్జీ కంపెనీ లిమిటెడ్ అనే పేరుతో ఒక అనుబంధ సంస్థ పేరును, అలాగే విదేశాలలో ఖనిజాల తవ్వకం ముఖ్యంగా కీలక ఖనిజాలు,రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ తదితర వ్యాపారాల నిర్వహణ కోసం సింగరేణి గ్లోబల్ లిమిటెడ్ అనే పేరుతో మరొక అనుబంధ సంస్థ రిజర్వు చేయించడం జరిగింది. గత నెలలో ఈ రెండు అనుబంధ కంపెనీల పేర్ల కోసం మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ కు అనుబంధంగా ఉన్న రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ లో దరఖాస్తు చేయగా ఇటీవల ఈ రెండు పేర్ల రిజర్వేషన్ కు అనుమతిని మంజూరు చేస్తున్నట్లు సంబంధిత శాఖ అధికారులు ఒక లేఖ ద్వారా తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు దిశా నిర్దేశంలో సంస్థ ఛైర్మన్ ఎన్. బలరామ్ ప్రత్యేక చొరవ, కృషితో ఈ రెండు అనుబంధ కంపెనీలను ఏర్పాటు దిశగా పేర్లను రిజర్వు చేసుకునే ప్రక్రియ పూర్తయింది. కాగా ఈ రెండు కొత్త అనుబంధ సంస్థల ఏర్పాటుపై కేంద్ర బొగ్గు శాఖ కూడా సానుకూలంగా స్పందించింది. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ అండర్ సెక్రెటరీ ప్రదీప్ రాజ్ నయన్ సింగరేణి సంస్థకు లేఖ రాశారు. సింగరేణి సంస్థ రెండు అనుబంధ సంస్థలను ఏర్పాటు చేసుకుంటున్న విషయాన్ని గుర్తిస్తున్నామని, ఆ సంస్థలు లాభదాయకంగా వ్యాపారాలు కొనసాగించాలని సూచిస్తున్నట్లు తెలిపారు. మొత్తం మీద చూస్తే గత 13 దశాబ్దాలుగా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ పేరుతో మాత్రమే నడుస్తున్న కంపెనీ ఇప్పుడు మరో రెండు అనుబంధ సంస్థలతో అంతర్జాతీయ స్థాయికి ఎదగడం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం అని పలువురు భావిస్తున్నారు.

# బీసీల ప్రాణ త్యాగాలు, పోరాటాలు ప్రభుత్వాలకు కనబడడం లేదా ?

- సాయి చారి మృతికి తీవ్ర సంతాపం
- సాయి చారి మృతి వృధా కానివ్వం, గ్రామ గ్రామాన పోరాడి బీసీల హక్కులను సాధిస్తాం
- బీసీ జేఏసీ జిల్లా కన్వీనర్ ఒడ్డేపల్లి మనోహర్
- స్వర్ణకారుల సంఘము పట్టణ అధ్యక్షులు ముత్తూజు రమేష్



**మంచిర్యాల, 7, డిసెంబర్ ( ప్రజా జ్యోతి):** బీసీల హక్కుల కోసం, ప్రభుత్వాలు హామీ ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, రాజకీయ పార్టీల మోసాలకు నిరసనగా పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్న సాయి చారి మృతి పట్ల మంచిర్యాల జిల్లా బీసీ జేఏసీ, స్వర్ణకారుల సంఘం తీవ్ర సంతాపం ప్రకటించింది, మంచిర్యాల జిల్లా పట్టణం లో బీసీ జేఏసీ, స్వర్ణకా రుల సంఘము ఆధ్వర్యంలో సాయి చారి మృతికి సంతాపంగా కొవ్వొత్తుల ర్యాలీ ని జగదాంబ కాంప్లెక్స చౌరస్తా నుంచి అర్చన టెక్స్టైల్స్ గుండా ఐబీ చౌరస్తా వరకు నిర్వహించి ఐబీ చౌరస్తా లో కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ జిల్లా కన్వీనర్ ఒడ్డేపల్లి మనోహర్, స్వర్ణకారుల సంఘం పట్టణ అధ్యక్షులు రమేష్ లు మాట్లాడుతూ, బీసీల హక్కుల కోసం, బీసీలకు ఇచ్చిన హామీలు అమలు కోసం గత రెండు సంవత్స రాలుగా పోరాటాలు చేస్తున్న, వందలాది నిరసనలు, ధర్నాలు, రాస్తా రోకోలు, , రాష్ట్ర బందులు, అనేక సభలు నిర్వహిస్తూ బీసీలంతా తమ గోడును చెప్పుకుంటున్న ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు పట్టించుకోవడంలేదని, రాష్ట్రవ్యాప్తంగా ఎంత ఉద్యమం చేసిన చివరికి బీసీలకు నిరాశ మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు, బీసీల కోసం గతంలో ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా పోరాటం చేసిన చివరికి చేదు అనుభవమే ఎదురైందని అన్నారు, ఎంతో ఆవేదనకు గురైన సాయి చారి పెట్రోలు పోసుకొని తాగల బెట్టుకొని, శరీరమంతా ఆహుతి అయితుండగా మరణించాడని అతని మరణం వృధా కాకుండా బీసీల హక్కుల సాధన కోసం పోరాటం చేస్తామని ప్రకటించారు, తెలంగాణ ఉద్యమం కోసం ప్రాణాలర్పించింది పోరాటాలు చేసింది బీసీలేనని ఆనాడు శ్రీకాంతాచారి మరణం తెలంగాణ ఉద్యమాన్ని తట్టి లేపిందని నేటి సాయి చారి ఉద్యమం కూడా బీసీల పోరాటాన్ని రగిలిస్తుందన్నారు. గ్రామ గ్రామాన పోరాటాన్ని ముమ్మరం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా నాయకులు నీలి శ్రీనివాస్, నరెడ్ల శ్రీనివాస్, కొండిళ్ల శ్రీనివాస్ అడిచర్ల సాగర్, లింగన్న పేట విజయ్,స్వర్ణకారుల సంఘము జిల్లా అధ్యక్షులు మట్టెల రమేష్ అంబేద్కర్ సంఘం మహిళా నాయకురాలు మద్దెల భవాని ,మంచిర్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి బాణాల క్రాంతి గౌరవ అధ్యక్షుడు కొండరన్నయ్య, సింగరేణి బీసీ అసోసియేషన్ నాయకులు బద్రి భూచ్చయ్య, జైపూర్ బీసీ జేఏసీ వేముల మల్లేష్, శ్రీరాంపూర్ బీసీ జేఏసీ నాయకులు నాగరాజు, వేముల కిరణ్, మందమర్రి బీసీ జేఏసీ నాయకులు తడిగొప్పుల రవి రాజా, ఎండి కలీం, స్వర్ణ కారుల సంఘము నాయకులు రాచర్ల గడ్డం బ్రహ్మాచారి కోశాధికారి రెండోది రాజేష్ బొజ్జ తిరుపతి శోభన్, ప్రవీణ్, రమేష్ సుబ్రహ్మణ్యం. హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థలను నిర్మించి బలోపేతం చేసిన కార్మికులు నేడు నిర్లక్ష్యాన్ని గురి అవుతున్నారు



మంచిర్యాల, 7, డిసెంబర్ ( ప్రజా జ్యోతి ): రాష్ట్ర సింగరేణి సంస్థను నిర్మించి, బలోపేతం చేసి, లాభాల దిశగా నడిపించిన కార్మికులే నేడు నిర్లక్ష్యానికి గురవుతున్నారని, ఉరికొయ్య లపై ఉన్నట్లుగా విశ్రాంత సింగరేణి బొగ్గుగని కార్మికులు ఆవేదనతో ఉన్నారని ఐఎన్టీయూసీ జాతీయ నాయకులు జెట్టి శంకర్ రావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలో ఐ ఎన్ టి యు సి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇతర నాయకులు కూడా మాట్లాడారు. ఐఎన్టీయూసీ తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ బి. జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు రిటైర్డ్ కార్మికుల తీవ్రమైన సమస్యలపై స్పందిస్తూ, నేటి వారి దుర్భర పరిస్థితి విచారకరంగా ఉందని, రిటైర్డ్ కార్మికుల గోడు వినేవారు లేరని, వారి బాధలు, ఆర్థిక ఇబ్బందులు ఎవరికి చెప్పుకోవాలి? ఎలా చెప్పుకో వాలని, పెన్షన్ పెరుగుదల లేదని, వైద్య సదుపాయాలు అత్యల్పం అని అన్నారు. పెన్షన్ పెండింగ్ కేసులు సంవత్సరాల తరబడి కోర్టుల్లో పెరుకపోయాయని, ద్రవ్యోల్బణం పెరిగినా పెన్షన్ మాత్రం పెరగడం లేదని అన్నారు. ఒకప్పుడు 10 శాతం మాత్రమే ఉన్న సింగరేణి లాభాలు ఇప్పుడు 34 శాతానికి చేరినా, ఆ లాభాల్లో విశ్రాంత కార్మికుల సంక్షేమం 'శూన్యం' అని అన్నారు. వన్ ఫ్యామిలీ-వన్ విజన్-వన్ మిషన్" అని ప్రకటిస్తున్న సింగరేణి సంస్థ నినాదంలో విశ్రాంత కార్మికులకు చోటులేదని విమర్శించారు. అధికారులకు అసమాన వైద్య సదుపాయాలు, 25 లక్షల వైద్య పరిమితి తో పాటు ఏటా 36 వేల వైద్య భత్యం ఇస్తున్నారని, అదే కార్మికులకు మాత్రం కేవలం 8 లక్షల వైద్య పరిమితి మాత్రమే అని, ఏటా వైద్యభత్యం శూన్యమన్నారు. ప్రాణానికి కూడా హోదా ప్రమాణాలు పెట్టడం న్యాయమా? అని ప్రశ్నించారు. గ్రాట్యూటీ అమల్లో కూడా అన్యాయం అని, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 2016 నుంచి, అధికారులకు 2017 నుంచి అమలు చేయగా, కార్మికులకు మాత్రం 2018 నుంచి అమలు చేసి తీవ్ర నష్టానికి విశ్రాంత కార్మికులను గురిచేశారన్నారు. సింగరేణి సంస్థ భారీ లాభాలు ఆర్జిస్తున్నా, విశ్రాంత కార్మికుల సంక్షేమం పూర్తిగా విస్మరించ బడిందని నాయకులు మండిపడ్డారు. ఈ సందర్భంగా కొన్ని ప్రతిపాదనలు చేశారు.

పెన్షన్ సమీక్షను ప్రతి మూడు సంవత్సరాలకు తప్పనిసరి చేయాలి పూర్తి ఉచిత వైద్య సదుపాయాలు కల్పించాలి గ్రాట్యూటీ పెంపును 2016 నుంచే వర్తింపజే యాలన్నారు. బొగ్గుగని కార్మికుడు యుద్ధ సైనికుడితో సమానమని, గని ప్రమాదాలు, విషవాయు వులు, దుమ్ము, ధ్వని కాలుష్యం మధ్య పోరాటం చేస్తూ సంస్థను ఉన్నత స్థితికి చేర్చిన బొగ్గుగని కార్మికుడు, నేడు దుర్భర జీవనంతో ఉరికొయ్యలకు వేలాడుతున్నాడని మరోసారి వ్యాఖ్యానించారు. బి.జనక్ ప్రసాద్ సారధ్యంలో హైదరాబాద్‌లో సింగరేణి కార్పొరేట్ హాస్పిటల్ ఏర్పాటు చేయడంవలన కార్మికులు, విశ్రాంత కార్మికులకు మెరుగైన వైద్యం అందించేందుకు, అలాగే సంస్థపై ఆర్థిక భారం తగ్గించే విధంగా అనేక మార్లు చైర్మన్, ఉన్నతాధికారులు, ప్రభుత్వ నేతలతో చర్చించి ప్రగతి సాధించామని తెలిపారు. కరువు భత్యం లేకుండా, తక్కువ పెన్షన్‌తో, పెరుగుతున్న వైద్య ఖర్చులను భరించలేక, మెడికల్ కార్డు పూర్తిగా నిండిపోయి అశహనంగా జీవిస్తున్న రిటైర్డ్ ఉద్యోగులకు అన్ని రకాల వ్యాధులకు అపరిమిత ఉచిత వైద్యం అందించాలంటూ ఐఎన్టీయూసీ నాయకత్వం డిమాండ్ చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర నాయకులు కలవేని శ్యామ్, గరిగ స్వామి, తిరుపతి రాజు, పేరం రమేష్, బీమ్ రవి, ఏనుగు రవీందర్ రెడ్డి, జీవన్ జోయల్, చాట్ల అశోక్, ల్యాగల శ్రీనివాస్, ఐరెడ్డి తిరుపతిరెడ్డి, మనోజ్, పిన్నింటి మల్లారెడ్డి,ఆర్. గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మోతుగూడలో ర్యాలీ: ఎన్నికల కోడ్ ఉల్లంఘన%ొ% కేసు నమోదు

ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 7 ప్రజా జ్యోతి: ఆసిఫాబాద్ మండలం మోతుగూడలో గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల నియమావళి ఉల్లంఘన జరిగింది. సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న వినోద్ కు మద్దతుగా గ్రామంలో ఎలాంటి అనుమతి లేకుండా ర్యాలీ నిర్వహించారని అధికారులు గుర్తించారు. గ్రామంలో మోటార్ పెట్టిలు, బైకులపై ఊరేగింపు, పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొనడం వంటివి జరిగాయని స్థానిక అధికారులు తెలిపారు. ఈ విషయం తేలడంతో ఎఫ్ఎస్టీ అధికారి నివేదిక ఆధారంగా వినోద్‌తో పాటు ర్యాలీలో పాల్గొన్న పలువురిపై కేసు నమోదు చేసినట్లు ఆసిఫాబాద్ సీఐ బాలాజీ వరప్రసాద్ ఆదివారం వెల్లడించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సమయంలో ఏ అభ్యర్థి అయినా ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, ప్రచార కార్యక్రమాలు చేస్తే అది స్పష్టమైన ఉల్లంఘనగా పరిగణిస్తామని ఆయన అన్నారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా, నిష్పక్షపాతంగా సాగేందుకు కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని సీఐ హెచ్చరించారు. ప్రజల్లో చట్టపరమైన అవగాహన పెరగాలని, అభ్యర్థులు కూడా నియమాలు పాటించి ఇతరులకు మంచి ఉదాహరణగా నిలవాలని ఆయన సూచించారు. గ్రామాల్లో శాంతి భద్రతలు భంగం కలగకుండా పోలీసులు అదనపు పర్యవేక్షణ చేస్తున్నారు.




# సంగీత సాహిత్య సుధా వాహిని సంస్థ ఆధ్వర్యంలో గీతాజయంతి

మంచిర్యాల, 7, డిసెంబర్ ( ప్రజా జ్యోతి): సంగీత సాహిత్య సుధా వాహిని సంస్థ ఆధ్వర్యంలో గీతాజయంతి సందర్భాన్ని పురస్కరించుకొని ఆదివారం ఉదయం మంచిర్యాల ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా గల సీఎంఆర్ కాంప్లెక్స్ (సుచిత్ర ఇన్)లో అష్టావధానం, కవి సమ్మేళనం లను నిర్వహించారు. ఆధ్యాత్మికము, సామాజికము అంశం ల పై కవులు కళాకారులు రసజ్ఞులైనటు వంటి ప్రేక్షకులు కళాభిమానులు సాహిత్య కళాపోషకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదము చేశారు. శతావధాన షడానన , శతావధాన పూర్ణచంద్ర, శతావధాని ద్యుమణి డా. మారేపల్లి వేంకట రమణ, పట్వర్ధన్ ప్రిన్సిపాల్ , (ఎఫ్.ఎ.సి), ప్రభుత్వ డిగ్రీ కళాశాల చెన్నూరు ల అష్టావధానం లో సంచాలకులు తెలుగు భాషా భూషణ్, అభినవ కవి కోకిల డాక్టర్ దాసరి శ్రీనాథ్ గౌడ్, కవి,రచయిత నిషిద్ధాక్షరిజి కౌటూరి ప్రసాద్, సమస్య వేదాంతం సురేష్ కుమార్, దత్త పది పై భూపతి సంతోష్, న్యస్తాక్షరి పై శ్రీమతి పోటు హైమావతి, చందోభాషణ పై పొనకంటి దక్షిణా మూర్తి, వర్ణన పైరాకుమార్ ఆశువు పై బ్రహ్మయ్యా చార్య అప్రస్తుతం పై శ్రీ దండనాయకుల వామన్ రావు లు పాల్గొన్నారు. ఈ కవి సమ్మేళనం కార్యక్రమ వివరణ కు సభాధ్యక్షులుగా తెలుగు భాషా భూషణ్, భాషా సమ్మాన్, అభినవ కవి కోకిల డాక్టర్ దాసరి శ్రీనాథ్ గౌడ్ లు వ్యవహరించగా, గౌరవ అతిథులు గా దండ నాయకుల వామన రావు, సాహితీ సంరక్షణ సమితి అధ్యక్షులు అల్లాడి శ్రీనివాస్, సాహితీ సంరక్షణ సమితి ప్రధాన కార్యదర్శి ఎల్కపల్లి మల్లేశం, కవి, సాహిత్యపో షకులు సామాజిక కార్యకర్త పొనకంటి దక్షిణామూర్తి, ప్రముఖ కవి రచయిత గాయకుడు దుర్గం రాజేశం గౌడ్, సంగీత సాహిత్య సుధావాహిని సంస్థ ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి బ్రహ్మయ్యాచార్య ఉపాధ్యక్షులు నోముల చంద్రశేఖర్ ప్రచార కార్యదర్శి ల ఆధ్వర్యంలో సుమారు 50 మంది కవులు పాల్గొని తమ కవితా గానం చేసారు. అవధాని పృచ్ఛకులు అడిగిన ప్రశ్నలకు చక్కని పద్య పూరణలు అందించి సభికుల ప్రశంసలు పొందడం జరిగింది. పాల్గొన్న కవులకు సంస్థ పక్షాన ఘనంగా సత్కారం చేశారు.

# సానుభూతి కాదు అభివృద్ధియే ముద్దు: సాలెగూడలో కాంగ్రెస్ అభ్యర్థి సంకల్పం

ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 7 ప్రజా జ్యోతి: ఆసిఫాబాద్ మండలం లోని సాలెగూడ గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న "నేను మీ కుమరం" తన అభ్యర్థిత్వాన్ని ప్రకటిస్తూ గ్రామ ప్రజలకు వినతిపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "సానుభూతి వద్దు%ొ% అభివృద్ధియే ముద్దు. గ్రామ ప్రజల అభివృద్ధియే నా దేహం. గ్రామం కోసం అందరం కలిసి పని చేసే సమయం వచ్చింది. ప్రజలు ఓటు వేయడం వారి వంతు, పని చేసి చూపించడం నా వంతు," అని పేర్కొన్నారు. గ్రామం అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకొని ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తి ఆశలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నానని తెలిపారు. "మీ ఆశలు నా బాధ్యత. వైఖరి కాదు పనితీరుతోనే నేను నా నిబద్ధత చూపిస్తా" అని అన్నారు. తాను గ్రామానికి సేవ చేయాలనే తపనతో సర్పంచ్ పోటీకి దిగినట్టు ప్రకటించిన ఆయన, గ్రామ ప్రజల ఆశీర్వాదం మరియు ఆశీర్వచనాలు కోరారు

